Santhiram Engineering College, Nandyal

# AICTE-VAANI 2026-2027

**All India Council for Technical Education**

Vibrant Advocacy for Advancement and Nurturing of Indian Languages

# Conference 2026

## Conference on Nanoscale Devices and Materials for Next Generation Computing

## తదుపరి తరం కంప్యూటింగ్ కోసం నానోస్థాయి పరికరాలు మరియు పదార్థాలపై సదస్సు

*From Nano to Next Gen Computing*



| 27 & 28 Nov. 2026 | 9:00 AM - 5:00 PM | SREC, Nandyal | Offline Mode |
|---|---|---|---|

**SANTHIRAM ENGINEERING COLLEGE**
**(AUTONOMOUS)**
NH-40, Nandyal - 518501, Andhra Pradesh

## About
# AICTE-VAANI

### Vibrant Advocacy for Advancement and Nurturing of Indian Languages

## Overview

AICTE-VAANI (Vibrant Advocacy for Advancement and Nurturing of Indian Languages) is a flagship scheme by the All India Council for Technical Education that provides financial grants of up to ₹2 lakh per program to approved institutions to host 2-to-3-day conferences, seminars, and workshops in any of the 22 official regional Indian languages. With an annual budget of ₹4 crore funding nearly 200 events, the initiative aims to bridge linguistic barriers in higher education by enabling faculty, research scholars, and students to discuss cutting-edge technical fields in their mother tongue. By inviting industry experts and promoting local resource creation, the scheme fosters the translation and publication of high-quality scientific literature, making technical education deeply accessible to students coming from regional-language backgrounds.

***Indian languages for technical learning***




## పరిచయం

ఏఐసీటీఈ–వాణి (AICTE–VAANI) అనేది భారతీయ భాషల అభివృద్ధి, పెంపోషణను ప్రోత్సహించేందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక పథకం. భారతదేశంలోని 22 అధికారిక ప్రాంతీయ భాషల్లో ఏదైనా ఒక భాషలో 2 నుంచి 3 రోజులపాటు సదస్సులు, చర్చాగోష్ఠులు, కార్యశాలలు నిర్వహించేందుకు ఆమోదం పొందిన విద్యాసంస్థలకు ప్రతి కార్యక్రమానికి గరిష్ఠంగా ₹2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. ₹4 కోట్ల వార్షిక బడ్జెట్‌తో సుమారు 200 కార్యక్రమాలకు నిధులు సమకూర్చే ఈ పథకం, ఉన్నత విద్యలో భాషాపరమైన అవరోధాలను అధిగమించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్, అంతరిక్ష సాంకేతికత, సైబర్ భద్రత వంటి అత్యాధునిక సాంకేతిక రంగాలపై తమ మాతృభాషలో చర్చించేందుకు అవకాశం కల్పిస్తుంది.పరిశ్రమల నిపుణులను ఆహ్వానించడం, ప్రాంతీయ భాషల్లో విద్యా వనరుల రూపకల్పనను ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన శాస్త్రీయ సాహిత్య అనువాదం, ప్రచురణకు ఈ పథకం తోడ్పడుతుంది. తద్వారా ప్రాంతీయ భాషా మాధ్యమాల్లో చదివిన విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకువస్తుంది.

*Technical knowledge in Indian languages*

# About Institution



Established in 2007, Santhiram Engineering College (SREC) offers B.Tech programmes in ECE, CSE, CSE-AIML and CSE-DS.

Postgraduate programmes include M.Tech in VLSI System Design, Embedded Systems, CSE and AIML, plus MBA and MCA. SREC is a JNTUA, Anantapuramu, recognised research centre.

## విద్యాసంస్థ గురించి

2007లో స్థాపించబడిన శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యా నాణ్యతకు, పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు కృషి చేస్తోంది. ఈసీఈ, సీఎస్ఈ, సీఎస్ఈ-ఏఐఎంఎల్, సీఎస్ఈ-డీఎస్ విభాగాల్లో బీటెక్ కోర్సులను అందిస్తోంది. వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, సీఎస్ఈ, ఏఐఎంఎల్ విభాగాల్లో ఎంటెక్‌తోపాటు ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ఉన్నాయి. ఈ సంస్థ అనంతపురములోని జేఎన్‌టీయూఏ గుర్తింపు పొందిన పరిశోధనా కేంద్రం.

# About Department

The Department of Electronics and Communication Engineering was established in 2007. B.Tech intake increased from 60 in 2007 to 90 in 2008, 120 in 2009 and 180 from 2025-26.

The department introduced M.Tech in VLSI System Design in 2011 and Embedded Systems in 2024-25, with 18 seats in each programme. B.Tech-ECE received NBA accreditation for 2023-24 to 2025-26.

The JNTUA-recognised research centre offers regular and part-time Ph.D. programmes. MoUs with industries and institutions, together with modern laboratories, support advanced learning and research.




## విభాగం గురించి

ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) విభాగం నాణ్యమైన సాంకేతిక విద్య, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 2007లో స్థాపించబడింది. బీటెక్ ప్రవేశ సామర్థ్యం 2007లో 60 నుంచి 2008లో 90కి, 2009లో 120కి, 2025-26 నుంచి 180కి పెరిగింది. 2011లో వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్‌లో, 2024-25లో ఎంబెడెడ్ సిస్టమ్స్‌లో ఎంటెక్ కోర్సులను ప్రారంభించింది. ఒక్కో కోర్సుకు 18 సీట్లు ఉన్నాయి. బీటెక్-ఈసీఈ కోర్సుకు 2023-24 నుంచి 2025-26 వరకు ఎన్‌బీఏ అక్రెడిటేషన్ లభించింది. జేఎన్‌టీయూఏ గుర్తింపు పొందిన పరిశోధనా కేంద్రంగా రెగ్యులర్, పార్ట్‌టైమ్ పీహెచ్‌డీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పరిశ్రమలు, విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలు, ఆధునిక ప్రయోగశాలలు అధ్యయనానికి, పరిశోధనలకు తోడ్పడుతున్నాయి.

*Education, innovation and research*

# Objective of the Conference

The Conference on Nanoscale Devices and Materials for Next Generation Computing explores the role of novel materials and nanoscale devices in advanced computing systems. As computational demands grow and conventional technologies reach their limits, the conference focuses on improvements in processing power, energy efficiency and miniaturisation.

Topics include two-dimensional materials such as graphene and transition metal dichalcogenides (TMDs), along with organic semiconductors for future transistors. Quantum dots, spintronic devices and topological insulators are also central to high-performance, low-power computing.

Researchers will discuss progress in nanoscale device fabrication and integration, including memristors, quantum computing and neuromorphic circuits, and their potential to improve data processing and computing architectures.




Next Generation Computing | Advanced Materials | Nano engineering Techniques | Innovation & Research

# సదస్సు లక్ష్యం

ఆధునిక కంప్యూటింగ్ వ్యవస్థల అభివృద్ధిలో నూతన పదార్థాలు, నానోస్థాయి పరికరాల పాత్రను అన్వేషించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. కంప్యూటింగ్ అవసరాలు పెరుగుతూ, సంప్రదాయ సాంకేతికతలు వాటి పరిమితులను చేరుకుంటున్న నేపథ్యంలో, నూతన పదార్థాలు, నానో ఇంజినీరింగ్ పద్ధతుల ద్వారా ప్రాసెసింగ్ శక్తి, విద్యుత్ వినియోగ సామర్థ్యం, సూక్ష్మీకరణను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది.

గ్రాఫీన్, ట్రాన్సిషన్ మెటల్ డైకాల్కోజెనైడ్లు (TMDs) వంటి ద్విమితీయ పదార్థాలు, సేంద్రియ అర్ధవాహకాలతో భవిష్యత్ ట్రాన్సిస్టర్ల అభివృద్ధిపై చర్చ జరుగుతుంది. అధిక పనితీరు, తక్కువ విద్యుత్ వినియోగం కోసం క్వాంటం డాట్లు, స్పిన్‌ట్రానిక్ పరికరాలు, టోపోలాజికల్ ఇన్సులేటర్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

నానోస్థాయి పరికరాల తయారీ, సమీకరణలో పురోగతితోపాటు మెమ్రిస్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, న్యూరోమార్ఫిక్ సర్క్యూట్లకు సంబంధించిన పరిశోధనలను ప్రదర్శిస్తారు. ఇవి డేటా ప్రాసెసింగ్ సామర్థ్యాలు, కంప్యూటింగ్ నిర్మాణాల అభివృద్ధికి తోడ్పడతాయి.

# Call for Papers

*Share your research*
*Contribute to knowledge*



**Research papers, conceptual papers, case studies and empirical studies are invited from academicians, researchers, students and industry experts on the conference themes.**

సదస్సు అంశాలకు సంబంధించిన పరిశోధనా పత్రాలు, భావనాత్మక పత్రాలు, కేస్ స్టడీలు, అనుభవాధారిత అధ్యయనాలను సమర్పించేందుకు విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, పరిశ్రమల నిపుణులను ఆహ్వానిస్తున్నాము.



## Important Dates ముఖ్యమైన తేదీలు

| Activity | Dates | కార్యకలాపం | తేదీలు |
|---|---|---|---|
| Abstract submission | 15 Oct 2026 | సారాంశ సమర్పణ | 15 అక్టోబర్ 2026 |
| Acceptance notification | 25 Oct 2026 | ఆమోద సమాచారం | 25 అక్టోబర్ 2026 |
| Registration deadline | 30 Oct 2026 | నమోదుకు చివరి తేదీ | 30 అక్టోబర్ 2026 |
| Full paper submission | 20 Nov 2026 | పూర్తి పత్ర సమర్పణ | 20 నవంబర్ 2026 |
| Conference dates | 27 & 28 Nov 2026 | సదస్సు తేదీలు | 27, 28 నవంబర్ 2026 |

## Conference Fee సదస్సు రుసుము

- **There are no charges for registration and participation.**
- **నమోదుకు, సదస్సులో పాల్గొనడానికి ఎటువంటి రుసుము లేదు.**

**Free Registration & Participation**

## Who Can Participate? ఎవరు పాల్గొనవచ్చు?

**Faculty members, researchers, research scholars, PG students, academicians, industry professionals, practitioners and interested stakeholders from higher education and research institutions.**

అధ్యాపకులు, పరిశోధకులు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు, వృత్తి నిపుణులు, ఉన్నత విద్యా, పరిశోధనా సంస్థలకు చెందిన ఆసక్తి గల భాగస్వాములు పాల్గొనవచ్చు.

## Number of Participants పాల్గొనేవారి సంఖ్య

**Minimum 50 participants**

**కనీసం 50 మంది పాల్గొనాలి**

## Publicatio ప్రచురణ

All accepted abstracts will be published in the conference proceedings. Selected papers will be considered for publication in a book with an ISBN.

ఆమోదం పొందిన సారాంశాలు సదస్సు పత్రాల సంపుటిలో ప్రచురించబడతాయి. ఎంపిక చేసిన పత్రాలను ISBN పుస్తకంలో ప్రచురించేందుకు పరిశీలిస్తారు.

*Research and innovation*

# How to Apply
## దరఖాస్తు చేయు విధానం




**Log in to the ATAL Academy website and register for the conference.**
అటల్ అకాడమీ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి సదస్సుకు నమోదు చేసుకోండి.

**All participants and presenters must register for the conference.**
పాల్గొనేవారు, పత్ర సమర్పకులు తప్పనిసరిగా సదస్సుకు నమోదు చేసుకోవాలి.

**Certificates are issued only to registered participants and presenters.**
నమోదు చేసుకున్నవారికి మాత్రమే పాల్గొన్నట్లు లేదా పత్రాన్ని ప్రదర్శించినట్లు ధ్రువపత్రాలు అందజేస్తారు.

**Registration and participation are free of charge.**
నమోదుకు, సదస్సులో పాల్గొనడానికి ఎటువంటి రుసుము లేదు.

**27 & 28 November 2026, SREC, Nandyal. Offline mode**
27, 28 నవంబర్ 2026. ఎస్ఆర్ఈసీ, నంద్యాలలో ప్రత్యక్ష సదస్సు.

**Register now**

నమోదు చేసుకోండి

**Registration / నమోదు లింక్** https://atalacademy.aicte.gov.in/login

# Conference Tracks సదస్సు విభాగాలు

### 1. Nanomaterials for Advanced Devices
అధునాతన పరికరాల కోసం నానో పదార్థాలు

| | |
|---|---|
| • Nanoelectronic and nanophotonic devices | • నానో ఎలక్ట్రానిక్, నానో ఫోటానిక్ పరికరాలు |
| • Nanomaterials for biomedical devices | • బయోమెడికల్ పరికరాల కోసం నానో పదార్థాలు |
| • Sensors and energy devices | • సెన్సర్లు, శక్తి సంబంధిత పరికరాలు |

### 2. Nanoelectronics
నానో ఎలక్ట్రానిక్స్

| | |
|---|---|
| • Nanotransistors: FinFETs, TFETs, CNTFETs and GNRFETs | • నానో ట్రాన్సిస్టర్లు: FinFETs, TFETs, CNTFETs, GNRFETs |
| • Nano-MEMS/NEMS devices | • నానో MEMS/NEMS పరికరాలు |
| • Quantum dots | • క్వాంటం డాట్లు |

### 3. Communication Networks
కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు

| | |
|---|---|
| • 5G, 6G and beyond mobile networks | • 5G, 6G, తదుపరి తరాల మొబైల్ నెట్‌వర్క్‌లు |
| • Optical and high-speed networks | • ఆప్టికల్, అధిక వేగం గల నెట్‌వర్క్‌లు |
| • Internet of Things (IoT) and Industrial IoT (IIoT) | • ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), ఇండస్ట్రియల్ IoT (IIoT) |

### 4. Signal and Image Processing with AI
AI ఆధారిత సిగ్నల్, ఇమేజ్ ప్రాసెసింగ్

| | |
|---|---|
| • Deep learning for audio, speech and biomedical signals | • ఆడియో, వాక్కు, బయోమెడికల్ సంకేతాల కోసం డీప్ లెర్నింగ్ |
| • Wearable device data processing | • ధరించగల పరికరాల డేటా ప్రాసెసింగ్ |
| • Signal and image processing on FPGA, GPU and IoT devices | • FPGA, GPU, IoT పరికరాలపై సిగ్నల్, ఇమేజ్ ప్రాసెసింగ్ |

*Research, collaboration and innovation*

# SANTHIRAM ENGINEERING COLLEGE
## (AUTONOMOUS)
NH-40, Nandyal - 518501, Andhra Pradesh

## CHIEF PATRONS



**Dr. M. Shanthiramudu**
Chairman



**Er. M. Sivaram**
Managing Director

## PATRON



**Dr. M. V. Subramanyam**
Principal

## CONVENERS



**Dr. Y. Mallikarjuna Rao**
Coordinator



**Dr. Shaik Javid Basha**
Co-Coordinator



*Together for a Better Tomorrow*